


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 166 పేజీలు - 08 వెల - 05/- సోమవారం 15-06-2026


## ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరికి కృతజ్ఞతలు తెలిపిన డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్



# కూటమి ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం!

● సోషల్ మీడియాలో కనిపించని వైసీపీ అధికారిక ఫేస్‌బుక్ పేజీ ● చంద్రబాబు ప్రభుత్వంపై జగన్ తీవ్ర ఆరోపణలు ● ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే ఈ చర్యలన్న జగన్ ● పేజీని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ ● న్యాయపరంగా పోరాడతామని స్పష్టీకరణ



వైసీపీ అధినేత జగన్ ఏపీ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తమ పార్టీ అధికారిక ఫేస్‌బుక్ పేజీని భారతదేశంలో కనిపించకుండా చేశారని, ఇది

మిగతాది 2లో

# దేశం దశ, దిశను మార్చేది యువతే

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తప్పించాలి

- భయం, ద్వేషం లేని భారత్ సీజేపీ లక్ష్యం
- ప్రముఖ పర్యావరణవేత్త
- సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్
- బాధ్యతను విస్మరిస్తున్న రాజకీయ నేతలు : మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్
- ఇందిరా పార్క్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ధర్నా
- డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐతో పాటు యువజన,
- విద్యార్థి, స్వచ్ఛంద సంస్థల మద్దతు



హైదరాబాద్ దేశం దిశ, దశను మార్చేది యువతేనని ప్రముఖ పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ అన్నారు. నీట్‌లో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంధ్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆదివారం హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. నగరంలోని జరిగిన సభలో వాంగ్‌చుక్ మాట్లాడుతూ సీజేపీ ఒక రాజకీయ వేదిక కాదనీ, ప్రతి భారతీయుడిని మేల్కొల్పడమే దాని ప్రాథమిక లక్ష్యమని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దే సంస్థల్లో వ్యవస్థాగత సమస్యలు సరిదిద్దడంతో పాటు పారదర్శకత, జవాబుదారీ తనం ఉండేలా చూడడంపై దేశం దృష్టి పెట్టాలన్నారు. ప్రధానమంత్రితో సహా ప్రతి ఒక్కరూ జవాబుదారీగా ఉండాలని తెలిపారు. 17 లక్ష?ల మంది విద్యార్థుల జీవితాల తో చెలగాటమాడి, ఐదుగురి మరణానికి కారణమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా



చేయాలనీ, లేదంటే ఎన్డీఏ సర్కార్ ఆయనను మంత్రి పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల గొంతులు అణచివేయకుండా, పౌరులు నిర్భయంగా తమ అభిప్రాయాలు వ్యక్తం చేసేలా దేశంలో పరిస్థితులు ఉండాలన్నారు. భయం, ద్వేషం లేని(ముక్త్ ) భారతే సీజేపీ లక్ష్యమని చెప్పారు. కేబీఆర్ పార్క్, మూసీ పరిరక్ష?ణ కోసం తెలంగాణలో జరుగుతున్న పోరాటాలను

మిగతా 2లో

# మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడిచింది రేవంత్ రెడ్డే




- మీనాక్షి నటరాజన్‌పై రేవంత్ కుట్ర అంటూ కేటీఆర్ వ్యాఖ్యలు
- ఆమెకు రాజ్యసభ సీటు రాకుండా బీజేపీతో రేవంత్ కుమ్మక్కయ్యారని ఆరోపణ
- కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శలు
- ఓటర్ల జాబితాపై అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. సొంత పార్టీ నేత, రాహుల్ గాంధీకి సన్నిహితురాలైన మిగతాది 2లో

# ఏపీకి వర్ష సూచన.. పలు జిల్లాలకు హెచ్చరిక

ఏపీలోని పలు జిల్లాలకు వర్ష సూచన జారీ



2లో

● దక్షిణ కోస్తాంధ్ర నుంచి తమిళనాడు వరకు విస్తరించిన అల్పపీడనం ● కొన్ని జిల్లాల్లో ఉరుములతో కూడిన మోస్తరు వర్షాలు ● మరికొన్ని చోట్ల తేలికపాటి జల్లులు పడే అవకాశం

## కాక్రోచ్ జనతా పార్టీ నిరసనకు హాజరుకానున్న ప్రకాశ్ రాజ్

● బెంగళూరులో కాక్రోచ్ జనతా పార్టీ నిరసన ● ఈ కార్యక్రమంలో పాల్గొంటానని వెల్లడించిన ప్రకాశ్ రాజ్ ● కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సీజేపీ డిమాండ్ ● నీట్ పేపర్ లీక్, పరీక్షల అవకతవకలపై వెల్లువెత్తిన ఆందోళనలు ● ప్రభుత్వాన్ని జవాబుదారీ చేయాలంటూ ప్రకాశ్ రాజ్ పిలుపు



నీట్-యూజీ 2026 పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మిగతాది 2లో

# సింగపూర్‌లో చంద్రబాబుకు ఘనస్వాగతం పలికిన తెలుగు ప్రజలు..

తెలుగు ప్రజలు చూపిన ప్రేమ ఎంతో ఆనందాన్నిచ్చిందని వెల్లడి

● రెండు రోజుల పర్యటన కోసం సింగపూర్ చేరుకున్న సీఎం చంద్రబాబు
● ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన తెలుగు ఎన్ఆర్ఐలు
● కుటుంబాలతో తరలివచ్చి అభిమానం చాటుకున్న ప్రవాసులు
● అందరినీ ఆప్యాయంగా పలకరించి ఫోటోలు దిగిన చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల (జూన్ 15, 16) పర్యటన నిమిత్తం సింగపూర్ చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి తెలుగు ప్రజలు, ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐలు) ఆయనకు అపూర్వ రీతిలో ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు రాక గురించి తెలుసుకున్న తెలుగు ఎన్ఆర్ఐలు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో విమానాశ్రయానికి తరలివచ్చారు. ముఖ్యమంత్రి పట్ల తమ అభిమానాన్ని చాటుకుంటూ సందడి చేశారు. వారి ఆప్యాయతకు స్పందించిన చంద్రబాబు, ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ, వారితో కలిసి ఫోటోలు దిగారు.

మిగతాది 2లో

# పల్నాడు జిల్లాలో విషాద ఘటన...

కృష్ణా నదిలో పడవ బోల్తా పడి నలుగురి మృతి

- పల్నాడు జిల్లాలో ఘోర పడవ ప్రమాదం
- బంధువుల ఇంటి వేడుకకు వెళ్లి తిరిగొస్తుండగా ఘటన
- పడవలో ఉన్న 10 మందిలో ఇద్దరు మృతి, ఇద్దరు గల్లంతు
- ఆరుగురిని సురక్షితంగా కాపాడిన స్థానికులు



2



ఏపీలోని పల్నాడు జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అచ్చంపేట మండలం, కోనూరు గ్రామం వద్ద కృష్ణా నదిలో ఓ పడవ బోల్తా పడిన ఘటనలో నలుగురు మృతి చెందారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. వివరాల్లోకి వెళితే, కోనూరు గ్రామంలోని కుంకలగుంట గంగయ్య అనే వ్యక్తి ఇంటికి బంధువులు వేడుక కోసం వచ్చారు. అనంతరం, సరదాగా గడిపేందుకు 10 మంది కలిసి ఒక చిన్న పడవలో నదిలో షికారుకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో పడవ అదుపుతప్పి ఒక్కసారిగా బోల్తా పడింది. దీంతో పడవలో ఉన్నవారంతా నీటిలో మునిగిపోయారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. వారు ఆరుగురిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చగలిగారు

# వర్షం వస్తే రోడ్లపై ఉండాల్సిందే

● అవసరమైతే నేనూ వస్తా ● ఉన్నతస్థాయి సమీక్ష?లో అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ ● జూన్ 1న చెప్పినా... నిర్లక్ష్యంగా వ్యవహరించారు ● మరోసారి అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు ● ఇప్పటికైనా వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ● వ్యవసాయ శాఖ అధికారులు సన్నద్ధం కావాలి

2



# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం...

పికప్ వ్యాన్ బావిలో పడి 8 మంది మృతి

- మహారాష్ట్రలోని షోలాపూర్ జిల్లాలో ఘోర ప్రమాదం
- ప్రయాణికులతో వెళ్తున్న పికప్ వ్యాన్ అదుపుతప్పి బావిలో పడిన వైనం
- ఈ దుర్ఘటనలో 8 మంది అక్కడికక్కడే మృతి
- ఘటనా స్థలంలో సహాయక చర్యలు
- ప్రమాదానికి గల కారణాలపై పోలీసుల దర్యాప్తు

2



# దేశం దశ, దిశను మార్చేది యువతే

ప్రశంసించారు. 50 ఏండ్ల క్రితం సింగపూర్ దేశం ఇండియాతో పోల్చితే అత్యంత దిగువన ఉండేదని గుర్తు చేశారు.
నిత్యం మత కల్లోలాతో సతమతమయ్యే దేశం నేడు ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన ధనిక దేశంగా మారిందన్నారు. అక్కడి పాలకులు, ప్రజలు కలిసి కట్టుగా సాగించిన ప్రయాణమే అందుకు కారణమని చెప్పారు. భారత యువత నిబద్ధతతో పని చేస్తే దేశం ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ మాట్లాడుతూ దేశంలో పాలకులు తమ బాధ్యతలను విస్మరించారని విమర్శించారు. గతంలో నేతలు ఇందుకు భిన్నంగా శాఖాపరమైన తప్పిదాలకు సైతం నైతిక బాధ్యత వహించేవారని గుర్తు చేశారు. భారీ రైలు ప్రమాదం తర్వాత మంత్రి పదవికి రాజీనామా చేసిన లాల్ బహదూర్ శాస్త్రి పేరును ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఉల్లిగడ్డ ధర పెరిగిందంటే... మేము ఉల్లిగడ్డ తినబోమని ఆర్థిక శాఖ మంత్రి, పెట్రోల్ డీజిల్ పెరుగుతున్నాయంటే బంగారం కొనొద్దని దేశ ప్రధాని చెప్తున్నారని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు ఉద్యోగాలు ఇస్తే మీరు విదేశాల నుంచి తీసుకురాని మిలియన్ డాలర్లు తీసుకువస్తారని చెప్పారు. ఆడ పిల్లలపై లైంగికదాడులు జరుగుతున్నాయంటే వాళ్ళు అంత రాత్రి బయటకు ఎందుకు పోతున్నారంటూ పాలకులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నించే వారిపై.... అర్బన్ నక్సలైట్, దేశ ద్రోహి, పాకిస్తాన్ వ్యక్తి అంటూ ముద్రలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
మీరు కాదు మేము అసలైన దేశ భక్తులమని చెప్పాల్సిన అవసరం వచ్చిందన్నారు. ఆన్‌లైన్‌లో ప్రారంభం అయిన ఈ (కాక్రోచ్) ఆవేశం... ఇప్పుడు స్ట్రీట్ ఫైట్ వరకు వచ్చిందని చెప్పారు. మీడియా, సోషల్ మీడియా, రాజకీయం మీ చేతిలో పెట్టుకుంటారు కానీ జనాగ్రహాన్ని చేతిలో పెట్టుకోలేరని పాలకులను హెచ్చరించారు. ప్రజల తరఫున తమ పోరాటం కొనసాగించాలని యువతకు పిలుపునిచ్చారు. విద్యా కమిషన్ మాజీ చైర్మెన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ కనీసం ఒక పరీక్షను కూడా పారదర్శకంగా నిర్వహించలేని వారు దేశాన్ని పాలిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర క్యాబినెట్ లోని వారి లంచగొండితనం, మూర్ఖత్వం వల్లే ప్రతి ఏటా పేపర్లు లీక్ అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత పన్నెండేండ్ల మోడీ పాలనలో పేదలకు ఎలాంటి న్యాయమూ జరగలేదన్నారు. దేశంలో నాణ్యమైన విద్యను ఇవ్వలేని దౌర్భాగ్యపు పరిస్థితి నెలకొందనీ, డిగ్రీ చదివిన పిల్లల్లో కేవలం ఆరు శాతం మందికే నైపుణ్యాలు ఉంటే మిగతా 94 శాతం మంది విద్యార్థుల గతేంటని నిలదీశారు. నీట్ కుంభకోణానికి బాధ్యుడైన ధర్మేంద్ర ప్రధాన్ కేవలం రాజీనామా చేస్తే సరిపోదనీ, ఆయనను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. సీజేపీ అధికార ప్రతినిధి విజేత దహియా మాట్లాడుతూ అభివృద్ధి అంటే...ప్రజలను ఇండ్ల నుంచి ఖాళీ చేయించడం, చెట్లను నరికివేయడం కాదన్నారు. ఈ దేశంలో నివసించే ప్రతి ఒక్కరికి జీవించే హక్కు ఉందనే విషయాన్ని పాలకులు గుర్తించాలని సూచించారు.
నీట్ నుంచి నెట్ వరకు లీకేజీల పరంపర : ?సీజేపీ
బహిరంగ సభలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ
నీట్ నుంచి నెట్ వరకు దేశంలో కొనసాగుతున్న లీకేజీల పరంపర వల్ల విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలను అంధకారంలోకి నెడుతున్నాయని డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఆదివారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద సీజేపీ నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొని మద్దతు ప్రకటించాయి. డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష?లు కోట రమేశ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు మాట్లాడుతూ 2019 నుంచి 2026 వరకు 65కు పైగా జాతీయ స్థాయి పరీక్షల పేపర్ లీకేజీలు లేదా అవకతవకలు జరిగాయని అధ్యయనాల్లో తేలిందన్నారు. 2024లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ వివాదం, యూజీసీ-నెట్ పరీక్ష రద్దు, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పనితీరుపై వచ్చిన ఆరోపణలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని బట్టబయలు చేశాయని తెలిపారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రత, జవాబుదారీతనం పూర్తిగా దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షల నిర్వహణ వ్యవస్థపై సమగ్ర న్యాయ విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి ఎండీ జావిద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్, కె. అశోక్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు లెనిన్, రాష్ట్ర నాయకులు రజనీకాంత్, శ్రీమాన్, భరత్, అర్జున్, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం....

మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. షోలాపూర్ జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న ఓ పికప్



వ్యాన్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 8 మంది మృతి చెందినట్లు పోలీసులు ఆదివారం వెల్లడించారు. మృతుల్లో నలుగురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. పోలీసులు అందించిన ప్రాథమిక వివరాల ప్రకారం, మృతులంతా పండరీపూర్ తాలూకా రంజని గ్రామానికి చెందిన సాగర్ చౌగులే కుటుంబ సభ్యులు, బంధువులుగా గుర్తించారు. వీరంతా మాల్వాడ్‌లోని ఆలయంలో దర్శనం పూర్తిచేసుకుని తిరిగి తమ స్వగ్రామానికి వెళుతుండగా మాల్వాడ్-పండరీపూర్ మార్గంలో ఈ విషాదం జరిగింది. తాండూల్వాడి సమీపంలోకి రాగానే వాహనం అదుపుతప్పి బావిలోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన బావికి ఎలాంటి రక్షణ గోడ లేకపోవడమే ఇంతటి ఘోరానికి ప్రధాన కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై ఎన్‌సీపీ (శరద్ పవార్) ఎమ్మెల్యే రోహిత్ పవార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే సహాయం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా పర్యవేక్షక మంత్రి జయకుమార్ గోర్ మాట్లాడుతూ.. బావికి రక్షణ గోడ లేకపోవడంపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక యంత్రాంగం సహాయక చర్యలను పర్యవేక్షిస్తోంది.

# మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడిచింది రేవంత్ రెడ్డే

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. సొంత పార్టీ నేత, రాహుల్ గాంధీకి



సన్నిహితురాలైన మీనాక్షి నటరాజన్‌కు రేవంత్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని, ఆమెపై తప్పుడు కేసు బనాయించి వేధించారని విమర్శించారు. ఆమెకు మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ సీటు రాకుండా అడ్డుకునేందుకు బీజేపీతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. ఆదివారం ఖైరతాబాద్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి అవినీతి, భూ ఒప్పందాలపై మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని, దీనికి ప్రతీకారంగానే హైదరాబాద్‌లో ఆమెపై తప్పుడు కేసు పెట్టించారని అన్నారు. సొంత పార్టీ నేతలనే వెన్నుపోటు పొడిచే నైజం రేవంత్ రెడ్డిదని ఆయన దుయ్యబట్టారు. హిట్లర్ తన ఆదర్శం అని సీఎం చెప్పడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలనను 'అట్టర్ ఫ్లాప్ సినిమా'గా అభివర్ణించిన కేటీఆర్, ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైందని, కనీసం 4,000 ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని ప్రశ్నించారు. రూ.4,000 నిరుద్యోగ భృతి హామీని కూడా విస్మరించారని మండిపడ్డారు. కోటి మంది మహిళలను లక్షాధికారులను చేశామని నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక రావడం ఖాయమని కేటీఆర్ జోస్యం చెప్పారు. ప్రజాతీర్పును ధిక్కరించి దానం నాగేందర్ కాంగ్రెస్‌లోకి ఫిరాయించడమే దీనికి కారణమని స్పష్టం చేశారు. జూన్ 25 నుంచి జరిగే ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని, డిజిటల్ సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

## సింగపూర్‌లో చంద్రబాబుకు ఘనస్వాగతం పలికిన తెలుగు ప్రజలు..

చిన చంద్రబాబు, ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ, వారితో కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా చంద్రబాబు తనను కలవడానికి వచ్చిన తెలుగు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. "నాకు, నా బృందానికి ఘన స్వాగతం పలికిన తెలుగు ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీరు మీ కుటుంబాలతో కలిసి వచ్చి చూపిన ప్రేమ, ఆప్యాయత నాకు ఎంతో ఆనందాన్నిచ్చాయి. మీ అందరితో మాట్లాడటం నాకు చాలా సంతోషాన్ని కలిగించింది. మీలో ప్రతి ఒక్కరి మద్దతును ఎప్పటికీ మరువలేను" అని చంద్రబాబు పేర్కొన్నారు. రెండు రోజుల పాటు సింగపూర్‌లో జరగనున్న పలు అధికారిక కార్యక్రమాల్లో చంద్రబాబు పాల్గొననున్నారు.

## కూటమి ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం

ఇది ప్రతిపక్షాల గొంతు నొక్కే చర్యేనని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే కక్షపూరితంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ ఏడాది ప్రారంభంలో తమ పార్టీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను తొలగించారని, ఇప్పుడు ఫేస్‌బుక్ పేజీని లక్ష్యంగా చేసుకున్నారని జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. "ఇది కేవలం వైసీపీపై జరిగిన దాడి కాదు. ప్రజాస్వామ్య విలువలు, భావప్రకటనా స్వేచ్ఛపై జరిగిన దాడి" అని ఆయన పేర్కొన్నారు. ఇలా ప్రతిపక్ష పార్టీ అధికారిక ఖాతాలను నిలిపివేయడం ప్రమాదకరమని, ఇది పూర్తిగా అప్రజాస్వామికమని అన్నారు. అమరావతి రాజధాని ఖర్చులు, డీఎస్సీ ప్రక్రియలో అవకతవకలు, టీటీడీ నెయ్యి టెండర్లు వంటి అంశాలపై ఆధారాలతో సహా అవినీతిని బయటపెడుతుండటంతోనే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు దిగుతోందని జగన్ ఆరోపించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలపై న్యాయపరంగా, రాజ్యాంగబద్ధంగా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. బెదిరింపులు, సెన్సార్‌షిప్‌తో తమ గొంతును అణచివేయలేరని, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడంలో వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడేందుకు, తమ ఫేస్‌బుక్ పేజీని తక్షణమే పునరుద్ధరించాలని జగన్ డిమాండ్ చేశారు.

## ఏపీకి వర్ష సూచన.. పలు జిల్లాలకు హెచ్చరిక

దక్షిణ కోస్తాంధ్ర నుంచి తమిళనాడు వరకు అల్పపీడనం విస్తరించిందని, దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. సోమవారం పలు ప్రాంతాల్లో వర్షాలు పడతాయని ఆయన వెల్లడించారు. మన్యం, అల్లూరి, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, నంద్యాల, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా శ్రీకాకుళం, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, గుంటూరు, బాపట్ల, చిత్తూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో కూడిన తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని వివరించారు. వర్షాలు, పిడుగులతో కూడిన ఉరుముల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. చెట్ల కింద, భారీ హోర్డింగుల సమీపంలో నిలబడటం సురక్షితం కాదని హెచ్చరించారు.

## పల్నాడు జిల్లాలో విషాద ఘటన...


మిగిలిన నలుగురు గల్లంతు కాగా, సమాచారం అందుకున్న రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గాలింపు చర్యల్లో నలుగురి మృతదేహాలను వెలికితీశారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టారు.

### కాక్రోచ్ జనతా పార్టీ నిరసనకు హాజరుకానున్న ప్రకాశ్ రాజ్

నీట్-యూజీ 2026 పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో భాగంగా బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో ఆదివారం 'కాక్రోచ్ జనతా పార్టీ' (జజ్పీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ప్రముఖ నటుడు, సామాజిక కార్యకర్త ప్రకాశ్ రాజ్ పాల్గొననున్నారు. యువత చేపట్టిన ఈ నిరసనకు ఆయన మద్దతు ప్రకటించారు. ఈ నిరసనలో పాల్గొనడంపై ప్రకాశ్ రాజ్ ఎక్స్ వేదికగా స్పందించారు. "ప్రభుత్వ వైఫల్యాలపై గళమెత్తేందుకు, ఈ శాంతియుత నిరసనకు మద్దతుగా బెంగళూరు వస్తున్నాను. దయచేసి అందరూ ఇందులో పాల్గొని ప్రభుత్వాన్ని జవాబుదారీ చేద్దాం" అని ఒజీబర్‌ూంఎఱఅస్త్ర అనే హ్యాష్‌ట్యాగ్‌తో పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వ విధానాలను తరచూ విమర్శించే ప్రకాశ్ రాజ్, ఈ నిరసనకు హాజరుకావడం ప్రాధాన్యత సంతరించుకుంది. నీట్ పేపర్ లీక్, సీబీఎస్ఈ సమస్యలు, పరీక్షల ఒత్తిడితో విద్యార్థుల ఆత్మహత్యలు వంటి అంశాలపై 'కాక్రోచ్ జనతా పార్టీ' అనే యువత నేతృత్వంలోని ఉద్యమం దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తోంది. ఇప్పటికే ఢిల్లీలోని జంతర్ మంతర్, పుణె, లక్నో, హైదరాబాద్‌లలో నిరసనలు చేపట్టారు. హైదరాబాద్‌లో జరిగిన నిరసనకు సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ మద్దతు తెలిపారు.

# వర్షం వస్తే రోడ్లపై ఉండాల్సిందే

హైదరాబాద్ 'వర్షాకాలం నేపథ్యంలో ఈనెల 1న నేను సమీక్ష నిర్వహించా. అనేక సూచనలు చేశా. అయినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించా రు. దాంతో ఈనెల 9న వర్షం వచ్చిన సమయంలో మున్సిపల్, పోలీసు అధికారుల మధ్య సమన్వ యం లోపించింది. ఈ పరిస్థితికి గల కారణాలను విశ్లేషించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి...' అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. మరోసారి ఇలాంటి పరిస్థితి వస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. వర్షాలు వచ్చినప్పుడు అధికారులు, పోలీసులు అందరూ రోడ్లపైనే ఉండాలని ఆదేశించారు. అవసరమైతే తానూ వస్తానని తెలిపారు. ?వర్షాలు పడినప్పుడు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుం డా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించా రు. వర్షాకాల సన్నద్ధతపై ఆదివారం హైదరాబాద్ లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష? సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కోర్ అర్బన్ రీజియన్‌లో వర్షం కారణంగా ఈనెల 9న ఏర్పడిన పరిస్థితులపై ఆరా తీశారు. సైబరాబాద్ తోపాటు అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ కావడంతో నగరవాసులు ఇబ్బందులు పడ్డారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ మున్సిపల్, పోలీసు, ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తం కాలేదన్నారు. ఆ శాఖ సూచనల మేరకు వర్షాలపై ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షం పడిన సమయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైడ్రా, ట్రాఫిక్, జలమండలి సిబ్బందితో పాటు సివిల్ పోలీసులు కూడా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాల్సిందేనన్నారు. పోలీసు కమిషనర్ నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు అందరూ రోడ్లపైకి రావాల్సిందేనని తేల్చిచెప్పారు. అవసరమైతే తానూ రోడ్డుపైకి వస్తానని చెప్పారు. వర్షం కారణంగా ట్రాఫిక్ జామ్ అయితే ఇకపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ విభాగంలోని ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డీజీపీకి సూచించారు. మానవ తప్పిదాల వల్ల సమస్యలు తలెత్తితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోనని హెచ్చరించారు. వర్షాల సమయంలో ఏర్పడే వాటర్ లాగింగ్ పాయింట్లు, బ్లాక్ స్పాట్లు, ట్రాఫిక్ జామ్ అయ్యే ప్రాంతాల డేటా ఆధారంగా అధికారులు సన్నద్ధం కావాలని సూచించారు. వర్షం కారణంగా పలు చోట్ల చెట్లు కూలిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ పునరుద్ధరణ వెంటనే జరగాలని సూచించారు. అవసరమైన చోట్ల మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు. వర్షం



సమయంలో విద్యుత్ సిబ్బంది అంతా క్షేత్రస్థాయిలో పనిచేసేలా చూడాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల వద్ద పటిష్ట చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. మాన్యువల్ ప్రకారం ప్రాజెక్టుల నిర్వహణ ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రాజెక్టుల వద్ద సంబంధిత ఇంజినీర్లు తప్పనిసరిగా స్థానికంగా ఉండాలని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ప్రాజెక్టులను వదిలి వెళ్లే ఇంజినీర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ కార్యదర్శిని ఆదేశించారు. ప్రాజెక్టుల గేట్ల మరమ్మతులు, నిర్వహణకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాకు సూచించారు. విత్తనాలు, యూరియా పంపిణీపై

దృష్టి సారించాలి

వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆ శాఖ అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ముఖ్యంగా విత్తనాలు, యూరియా పంపిణీపై దృష్టి సారించాలన్నారు. రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీ చేయాలని ఆదేశించారు. యూరియా స్టాక్ , పంపిణీ కోసం స్థానిక వ్యవసాయ అధికారిని బాధ్యుడిగా నియమించడంతో పాటు రెవెన్యూ సిబ్బందిని కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. సన్న వడ్ల కోసం వ్యవసాయ శాఖ ప్రకటించిన ఎనిమిది రకాల విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

తాగునీరు కలుషితం కాకుండా చూడాలి

వర్షాల కారణంగా తాగునీరు కలుషితం కాకుండా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. గతంలో తాగునీటి కాలుషితం కారణంగా జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు నిర్వహించాలని జలమండలి అధికారులను ఆదేశించారు. నీటి కలుషితం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్య శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మందులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా నీటి నిల్వలు ఏర్పడి అపరిశుభ్ర వాతావరణం ఏర్పడే అవకాశం ఉన్నందున శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, జలమండలి, వైద్య ఆరోగ్య శాఖలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. పోలీసు, ట్రాఫిక్, ఫైర్, హైడ్రా, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్‌తో పాటు ఇరిగేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, వైద్య ఆరోగ్య శాఖ, పోలీసు శాఖ, వ్యవసాయ శాఖ, వాతావరణ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా

# సైకిల్ ర్యాలీ నిర్వహించిన నంద్యాల జిల్లా పోలీసులు.

సైక్లింగ్ ను మీతో పాటు మీ పిల్లలకు అలవాటుగా మార్చండి.

- ● ఆరోగ్యవంతమైన జీవితానికి సైక్లింగ్ చాలా అవసరం.
- ● సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీ చిన్ని కృష్ణ .





పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా పట్టణ కేంద్రంలో ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా నంద్యాల పోలీసుల ఆధ్వర్యంలో సండే ఆన్ సైకిల్ అనే ర్యాలీ కార్యక్రమాన్ని సాయుధ బలగల అదనపు ఎస్పి బి. చిన్ని కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నంద్యాల పట్టణ కేంద్రంలోని పద్మావతి నగర్ లోని ఇండోర్ స్టేడియం నుండి ప్రారంభమై పద్మావతి నగర్ ఆర్చ్ ,శ్రీనివాస సెంటర్ ,కల్పనా సెంటర్, గాంధీ చౌక్ మీదుగా తిరిగి ఇండోర్ స్టేడియం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా సాయుధ బలగాల అదనపు ఎస్పి మాట్లాడుతూ.....మారుతున్న జీవనశైలి కారణంగా వస్తున్న ఆరోగ్య సమస్యలను అధిగమించడానికి ప్రతి ఒక్కరూ శారీరక శ్రమను అలవాటు చేసుకోవాలని, అందులోనూ సైక్లింగ్ అత్యంత ఉత్తమమైన మార్గమని అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఫిట్‌నెస్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు నగరంలో ప్రత్యేక 'సైకిల్ ర్యాలీ' విజయవంతంగా నిర్వహించబడింది. గత వారం (7వ తేదీన) ప్రారంభమైన ఈ అవగాహన ఉద్యమం, ఈరోజు (14వ తేదీన) నాటికి రెండు వారాలు పూర్తి చేసుకుంది. నేటి ఆధునిక కాలంలో మోటారు వాహనాల వాడకం పెరిగిపోవడం వల్ల చిన్న వయసులోనే గుండె జబ్బులు, ఇతర ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పూర్వపు రోజుల్లో వలె సైకిల్ తొక్కడం లేదా నడకను జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. మన ఆరోగ్యం బాగుంటేనే మన కుటుంబం ఆనందంగా ఉంటుంది. కాబట్టి, నేటి నుంచే మన పిల్లలకు కూడా సైక్లింగ్ అలవాటు చేద్దాం. మొదట రోజుకు 2 నుండి 3 కిలోమీటర్లతో ప్రారంభించి, ఆపై క్రమంగా దూరాన్ని పెంచుకుంటూ ఆరోగ్య భారతాన్ని నిర్మిద్దాం అని పిలుపునిచ్చారు."

# జూన్ 15న ప్రజా సమస్యల పరిష్కార వేదిక.

ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహణ.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలనే లక్ష్యంతో జూన్ 15వ తేదీ (సోమవారం) జిల్లా వ్యాప్తంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందని తెలిపారు. కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను నేరుగా అధికారులకు సమర్పించవచ్చని, అలాగే meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదులు నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందని తెలిపారు. సమర్పించిన అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు తమ సమస్యలకు సంబంధించిన వినతులను ముందుగా మండల, డివిజన్ లేదా మున్సిపల్ స్థాయి కార్యాలయాల్లో సమర్పించి, అక్కడ పరిష్కారం కాని అంశాలను మాత్రమే జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఓటరు జాబితా సవరణపై ప్రత్యేక దృష్టి.

- ● నంద్యాలలో ఘనంగా ఎస్ఐఆర్ అవగాహన సదస్సు.
- ● నంద్యాల టీడీపీ కార్యాలయంలో ఓటరు నమోదు పై అవగాహన.
- ● క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని పార్టీ శ్రేణులకు మంత్రి ఫరూక్ పిలుపు.











పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఎస్ఐఆర్) అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మరియు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , నంద్యాల జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ద్వారా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకోవడానికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అర్హులైన ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటరు నమోదు అనేది ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన అంశమని, పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి ఓటరు నమోదు, ధృవీకరణ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

టీడీపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు తమ నియోజకవర్గ పరిధిలో అర్హులైన ఓటర్ల వివరాలను సరిచూసుకోవడంలో చొరవ చూపాలని, ఎటువంటి తప్పులు లేకుండా జాబితా రూపొందేలా అధికారులు, ప్రజల మధ్య సమన్వయం చేయాలనీ తెలిపారు . మీటింగ్ అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి మంత్రి ఫరూక్ భోజనం చేశారు

ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్, జిల్లెల శ్రీరాములు, చాబోలు ఇలియాజ్ , మునగాల విశ్వనాథ్ రెడ్డి , కండే శ్యామ్ సుందర్ లాల్, మిద్దె ఉసేని, గోవిందు నాయుడు, శ్రీదేవి, నాగార్జున మరియు నంద్యాల నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## చిన్న తప్పులకూ ఉద్యోగ బహిష్కరణ సరికాదు: సుప్రీంకోర్టు



ఢిల్లీ, జూన్ 14 ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలకు సంబంధించి సుప్రీంకోర్టు ( కీలక వ్యాఖ్యలు చేసింది. ఉద్యోగి చేసిన చిన్నతప్పులకు ఉద్యోగం నుంచి తొలగించడం అనేది అత్యంత కఠినమైన శిక్ష అని తెలిపింది. తీవ్రమైన దుష్ప్రవర్తన నిరూపితమైతేనే ఉద్యోగ బహిష్కరణ శిక్ష వేయాలని పేర్కొంది. చిన్నచిన్న తప్పులకు ఉద్యోగం నుంచి తీసేయడం అన్యాయమని చెప్పింది. ఉద్యోగి చేసిన తప్పు తీవ్రత, దాని ప్రభావం, పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని శిక్ష విధించాలని న్యాయస్థానం సూచించింది. 'శిక్ష అనేది చేసిన తప్పుకు తగినట్లుగా ఉండాలి' అని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉద్యోగిపై ఉన్న ఆరోపణల తీవ్రత ఆధారంగా మాత్రమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, ప్రతి తప్పుకు ఉద్యోగ బహిష్కరణే పరిష్కారం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. క్రమశిక్షణా అధికారులు నిర్ణయాలు తీసుకునే సమయంలో న్యాయం, మానవత్వం రెండింటి మధ్య సమతుల్యత పాటించాలని సుప్రీంకోర్టు సూచించింది. ఉద్యోగి భవిష్యత్తు, కుటుంబ పరిస్థితులు తదితర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ వ్యాఖ్యలు ప్రభుత్వ, ప్రైవేటు రంగ ఉద్యోగులకు సంబంధించిన క్రమశిక్షణా చర్యల విషయంలో మార్గదర్శకంగా నిలిచే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యక్రమాలలో కొనసాగుతాము

కర్నూలు ప్రతినిధి. జూన్ 14 . (పల్లె వెలుగు ):కర్నూలు లో జిల్లా కలెక్టర్ కార్యాలయం




సమీపంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆఫీసులో, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లాస్థాయి కార్యకర్తల, నాయకుల సమావేశం వై ఆశీర్వాదం అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి కర్నూలు జిల్లా ఇన్చార్జి బాధ్యులు పి సూర్యం, పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్కే గౌస్ ఆధ్వర్యంలో, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ యతేంద్ర కుమార్ వర్గం నుండి తాటిపాటి తిరుపాల్, సిపిఐ ఎంఎల్ పార్టీ నుండి నల్లబోతుల వెంకటేశ్వర్లు ఆయా పార్టీల విధానాలు నచ్చక, ఆ పార్టీలకు రాజీనామా చేసి ఆ ఇద్దరి నాయకులకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకోవడం జరిగింది. ఇకనుండి సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యక్రమాలలో కొనసాగుతామని పత్రిక ముఖంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు రాజేష్, సోమన్న పాల్గొన్నారు.

# అభిషేకాలు, అర్చనలతో ఆదివారం పూజలు





హోళగుంద పల్లె వెలుగు జూన్ 14 ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దేవరగట్టులో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీ మళమల్లేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మళమల్లేశ్వర స్వామి వారికి అభిషేకం, బిల్వార్చన, బండారు అర్చన నిర్వహించగా, అమ్మవారికి కుంకుమార్చన, ఆకు పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు గిరి స్వామి, మనోహర్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం చిన్నారులకు కుంకుమ, బండారు మెట్లు కనిపిస్తూ కొండపైకి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ ఆలయ నిర్వహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. దేవరగట్టు పరిసర ప్రాంతం భక్తులతో కళకళలాడింది.

# పద్మశ్రీ మందా కృష్ణ మాదిగను కలిసిన పగడాల పాండు.



ఆదోని (పల్లె వెలుగు): పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కలిసిన రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పగడాల పాండు ఈరోజు హైదరాబాద్ నగరంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆలూరు నియోజకవర్గం, ఆస్పరి మండలం, నగరూరు గ్రామానికి చెందిన రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పగడాల పాండు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన చిన్నన్న ఎమ్మార్పీఎస్ నాయకుడు మాజీ కామ్రేడ్ క్రీ.శే. పగడాల గోవిందరాజులు కుమారుడి వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేసి, వివాహ వేడుకకు విచ్చేయాలని కోరారు. ఆహ్వానాన్ని స్వీకరించిన మందకృష్ణ మాదిగ ఈ నెల 18వ తేదీన ఆదోనిలోని చేకూరి ఫంక్షన్ హాల్ లో జరగనున్న వివాహ వేడుకకు హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ సమావేశం ఆత్మీయ వాతావరణంలో జరిగిందని, సామాజిక అంశాలు మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై కూడా చర్చించినట్లు పగడాల పాండు తెలిపారు.

# పారిశుద్ధ కార్మికుల శ్రమకు తగ్గ వేతనం ఇవ్వండి



దొర్నిపాడుజూన్ 14 పల్లె వెలుగు న్యూస్ అనునిత్యం,దుర్వాసనను భరిస్తూ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా శ్రమిస్తున్న పారిశుద్ధ కార్మికుల శ్రమకు తగ్గ వేతనాలను ప్రభుత్వం ఇవ్వాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు దొర్నిపాడుమండలంలోని అన్ని గ్రామాలలో తెల్లవారక ముందేవిజిల్ వేస్తూ ప్రజలను నిద్రలేపి వారి ఇళ్లలో ఉన్న చెత్తను చెదారం, కుళ్లిపోయి దుర్వాసన వస్తున్న కూరగాయలను సేకరిస్తున్న పారిశుద్ధ కార్మికులకు వేతనాలు పెంచడంతోపాటు వారి ఉద్యోగాలకు ప్రభుత్వం భరోసా కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు

# పాత ఫ్లై ఓవర్ బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి.





ఆదోని (పల్లె వెలుగు): ఆదోని పట్టణంలో పాత ఫ్లైఓవర్ బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, నాయకులు వెంకటేష్, నాగరాజు, శ్రీనివాసులు, అజీమ్ ఖాన్, తెలిపారు. నిన్న రాత్రి కురిసిన వర్షానికి పాత ఫ్లైఓవర్ బ్రిడ్జి సైడ్ వాల్ (ప్రహరీ గోడ) కూలి పోయిన బ్రిడ్జి స్థానంను సిపిఎం పార్టీ బృందం పరిశీలించడం జరిగింది. పాత బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేకమార్లు ఆందోళనలు, అధికారులకు, వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ చెవిటి వారి ముందు శంఖం ఊదిన చందంగా ఉందని వారు తెలిపారు. తెల్లవారుజామున సమయంలో సైడ్ వాల్ కూలిపోవడంతో పెద్ద పెను ప్రమాదం తప్పిందని వారు గుర్తు చేశారు. అదేవిధంగా సిపిఎం,సిపిఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో బ్రిడ్జి పై రాస్తారోకో నిర్వహించి, నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న,సిపిఐ పట్టణ కార్యదర్శి వీరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిశెట్టి ప్రకాష్ తదితరులు మాట్లాడడం జరిగింది.

# పట్టణ శివారు ప్రాంతాలను పట్టించుకోని మున్సిపల్ అధికారులు.

డివైఎఫ్ఐ నాయకులు ఆదోని.



ఆదోని (పల్లె వెలుగు): ఆదోని పట్టణ శివారు ప్రాంతాల అభివృద్ధిని మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదోని పట్టణ పరిధిలోని పర్వతాపురం నుండి ఆదోనికి వెళ్లే రహదారిపై ఇటీవల సుమారు ఒక కిలోమీటర్ మేర మరమ్మత్తు పనులు చేపట్టారని తెలిపారు. అయితే రహదారి ఇరువైపులా గరుసు వేయకపోవడంతో వర్షాల కారణంగా రహదారి దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల సొమ్ముతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే ప్రజాధనం వృథా అవుతుందని పేర్కొన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రహదారి ఇరువైపులా గరుసు వేసి, వర్షాల వల్ల రోడ్డు దెబ్బతినకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.
పట్టణ శివారు ప్రాంతాల్లోని మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్వతాపురం ఏరియా సహాయ కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

రుద్రవరం.పల్లె వెలుగు : రుద్రవరం కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



2002-2007 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆపదలో ఉన్న తమ తోటి స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మాచినేనిపల్లె గ్రామానికిచెందిన స్నేహితుడు మా భాష ఆర్థిక సమస్యలతో బాధపడుతూ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న మిత్ర బృందం, వెంటనే స్పందించి తమ వంతుగా రూ. 50,000 నగదును అందజేశారు. మా భాషకు భార్య, 4 సంవత్సరాల కుమార్తె, 2 నెలల కుమారుడు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న మిత్రబృందం వారి కుటుంబానికి ఏదోక విధంగా ఆర్దికంగా సహాయపడాలని తమ వంతుగా అందరూ కలిసి రూ 50,000లు ఆర్థిక సహాయం అందజేశారు. ముఖ్యంగా గతంలో కేవలం అబ్బాయిలే ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనగా, ఈసారి గత ఏడాది జరిగిన ఆత్మీయ సమ్మేళనం స్ఫూర్తితో అమ్మాయిలు కూడా పెద్ద ఎత్తున ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించడం విశేషం. గతంలో కూడా తమ బ్యాచ్‌కు చెందిన సుమారు 15 మంది మిత్రులకు వివిధ సందర్భాల్లో అండగా నిలిచిన ఈ విద్యార్థులు, ఆపదలో ఆదుకునేవాడే నిజమైన మిత్రుడని నిరూపిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, మా భాష మస్తాన్, ప్రతాప్, శ్రీనాథ్ రెడ్డి, హుసేని, కాశీం, నరసింహ, జగన్, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ యువతకు ఉపాధి అవకాశాలు: కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ

- పీఎంఈజీపీ, ఎంఎస్ఎంఈ, ఎన్ఎల్ఎం స్కీమ్‌లను ఉపయోగించుకోవాలని పిలుపు.

**● కులవృత్తుల పరిరక్షణకు వినూత్న ఆలోచనలు అవసరం ● ప్రభుత్వ పథకాలతో స్వయం ఉపాధి సాధించాలి**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో చదువు మనిషిని గొప్పవాడిని చేస్తే, ఒక మంచి ఆలోచన మహనీయుడిని చేస్తుందని, ఆ ఆలోచనే వారసత్వంగా కొనసాగితే ఒక చరిత్ర సృష్టిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అభివృద్ధి మరియు సంక్షేమ కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ అన్నారు. కులవృత్తులు కనుమరుగవుతున్న నేటి ఆధునిక కాలంలో విశ్వబ్రాహ్మణ యువతీ యువకులు వినూత్నంగా ఆలోచించి ఆర్థికంగా స్థిరపడాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో కుటుంబ మనుగడ సాగాలంటే భార్యాభర్తలు ఇరువురు శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్థిక స్తోమత లేని వారి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పలు సంక్షేమ పథకాలు, చిన్నా మరియు మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు లభిస్తున్న రుణ సౌకర్యాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువత ఉపాధి కోసం అందుబాటులో ఉన్న పలు కీలక ప్రభుత్వ పథకాల వివరాలను ఆమె వెల్లడించారు.
1. పీఎంఈజీపీ (ృవీజు+ూ) - ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్:
ఎనిమిదో తరగతి అంతకంటే ఎక్కువ చదువుకున్న యువతీ యువకులు ఈ పథకం కింద రుణాలు పొందవచ్చు. తయారీ రంగం (మీఱఅబటుఖీబతీఱఅన్త్ర): గరిష్టంగా రూ. 50 లక్షల వరకు రుణం. సేవా రంగం (సావతీజఱషవ ావష్శీతీ): గరిష్టంగా రూ. 20 లక్షల వరకు రుణం. సబ్సిడీ వివరాలు: పట్టణ ప్రాంత వాసులకు 25 శాతం, గ్రామీణ ప్రాంత వాసులకు 35 శాతం సబ్సిడీ లభిస్తుంది. ఎలాంటి పూచీకత్తు (ఖఅంవఐబతీవఒ ాశ్మీఅం) లేకుండానే ఈ రుణాలు మంజూరవుతాయి. 2. ఎంఎస్ఎంఈ (మీవీజు) రుణాలు: చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునే వారికి, అలాగే ఇప్పటికే ఉన్న పరిశ్రమలను ఆధునీకరించుకోవాలనుకునే (అప్‌డేట్) వారికి ఈ రుణాలు ఎంతో ఉపయోగకరం. అర్హత: 18 నుండి 65 సంవత్సరాల వయస్సు గల ఆసక్తి గలవారు అర్హులు. రుణ పరిమితి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కోటి రూపాయల నుండి రూ. 30 కోట్ల వరకు అన్-సెక్యూర్డ్ (పూచీకత్తు లేని) రుణాలు పొందే అవకాశం ఉంది. మార్జిన్ మనీ: కేవలం 10 శాతం మార్జిన్ మనీతోనే ఈ వ్యాపారాలను ప్రారంభించవచ్చు. 3. ఎన్ఎల్ఎం (చీూవీ) - నేషనల్ లైవ్ స్టాక్ మిషన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా పశుగ్రాసం, జీవాల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తారు. కోళ్లు, గొర్రెలు, మేకల పెంపకాన్ని వ్యాపారంగా ఎంచుకునే యువతీ యువకులకు ఈ పథకం కింద 50 శాతం భారీ సబ్సిడీ అందుబాటులో ఉంది. అపారమైన అవకాశాలు కలిగిన ఈ ప్రభుత్వ పథకాలను విశ్వబ్రాహ్మణ యువత, మహిళలు తమ ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా వినియోగించుకుని, సొంతంగా పరిశ్రమలు స్థాపించి ఆర్థిక స్వావలంబన సాధించాలని కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ ఆకాంక్షించారు.

# ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరికి కృతజ్ఞతలు తెలిపిన డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్

నంద్యాల ప్రతినిధి. జూన్ 14 . (పల్లె వెలుగు



):గత నాలుగు సంవత్సరముల నుండి దివ్యాంగులు మూడు చక్రాల బ్యాటరీ ట్రై సైకిల్స్ లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి దృష్టికి డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ కమిటీ తరపున వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి 29-12-2024 తేదీన స్థానిక ఎంపీ కార్యాలయంలో మెమోరాండం అందజేయడంజరిగినది. తరువాత ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ నందు 28-01-2025 తేదీన ఒక సమావేశానికి హాజరైన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి తీసుకుని వెళ్లగా. 28-06-2025 నుండి18లి07-2025 తేదీ వరకు నంద్యాల జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో అసెస్మెంట్ క్యాంపు నిర్వహించడం జరిగినది . ఆ శిబిరాలలో దివ్యాంగులు వయోవృద్ధులను గుర్తించి ఆన్లైన్లో పేర్లు నమోదు చేసి 01-10-2025 తేదీన నంద్యాలలోని అయ్యలోరిమిట్ట సమీపంలో ఉన్న నవజీవన్ చెవిటి మూగ పాఠశాల నందు వయోవృద్ధులకు వీల్ చైర్స్, వాకర్సు, హ్యాండ్ స్టిక్స్, బెల్ట్స్ నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ జి నారాయణ స్వామి , కర్నూలు ఉమ్మడి జిల్లా దివ్యాంగుల అసిస్టెంట్ డైరెక్టర్ రయిస్ ఫాతిమా చేతులమీదుగా అందజేయడం జరిగినది. ఆ తరువాత 21-04-2026 తేదీన మరల నంద్యాల ఎంపి కార్యాలయంలో ఎంపీ బైరెడ్డి శబరి దృష్టికి దివ్యాంగులు మూడు చక్రాల బ్యాటరీ ట్రై సైకిల్స్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారని డిసేబుల్ టు రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఆమె దృష్టికి తీసుకు వెళ్లడం జరిగినది. స్పందించిన ఎంపీ బైరెడ్డి శబరి తొందరలోనే మీకు కచ్చితంగా ట్రై సైకిల్స్ ఇచ్చే విధంగా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీ ప్రకారం రేపు జిల్లాలోని దివ్యాంగులు అందరికీ దివ్యాంగుల సహాయ పరికరాలను మూడు చక్రాల బ్యాటరీ సైకిల్స్, వీల్ చైర్స్, హియరింగ్ మిషన్స్,చంక కర్రలను దాదాపుగా నాలుగు కోట్ల రూపాయల దివ్యాంగుల, వయోవృద్ధుల సహాయ పరికరాలను నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో పంపిణీ కార్యక్రమం చేస్తున్నందుకు, వయోవృద్ధుల దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపుతున్న నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరికి డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ కమిటీ తరపున ప్రత్యేకంగా వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎస్ ఎల్లయ్య, సభ్యులు నబి రసూల్, రసూల్, మనన్ తదితరులు పాల్గొన్నారు.

# కురుబ, కురువ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.

**ఎస్ ఆర్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ సవితమ్మ ఆధ్వర్యంలో.**



ఆదోని (పల్లె వెలుగు): ఎస్ ఆర్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ సవితమ్మ ఆధ్వర్యంలో కురువ విద్యార్థులకు ప్రతిభా పురస్కార కార్యక్రమం. ఈ కార్యక్రమంలో 10వ తరగతిలో 580 పైగా మార్కులు మరియు 12వ తరగతిలో 950 పైగా మార్కులు తెచ్చిన విద్యార్థులకు నగదు బహుమతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు నిర్వహిస్తున్న ఎస్ ఆర్ ఆర్ ట్రస్టు ద్వారా రాయలసీమ జిల్లాలో కురుబ కురుమ కురువ విద్యార్థులు పదో తరగతి లో 580 పైగా మార్కులు తెచ్చిన విద్యార్థులకు 25000 మరియు ఇంటర్లో 950 పైగా మార్కు తెచ్చిన విద్యార్థులకు 50,000 చొప్పున నగదు బహుమతిని ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప మరియు కుల పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, చైర్మన్ ప్రస్తావిస్తూ ఇది కేవలం ప్రారంభమే మాత్రం ఇలాంటి సేవా కార్యక్రమం ముందు ముందు ఎన్నో చేయాలని మంత్రిగారిని కోరినారు, అంతేకాదు ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్క కులంలో ప్రతి ఒక్క సామాజిక వర్గంలో జరిగితే పేద విద్యార్థుల కలలను నెరవేర్చడంలో తోడు అవుతుందని పేర్కొన్నారు, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంతో భావితరాలకు పునాదిగా మారుతుంది, విద్యార్థుల కలలను నెరవేర్చడంలో ఇలాంటి సేవలు అవసరం ఉంది, రాష్ట్రంలో కురుబ విద్యార్థులు పై చదువు కు ఈ సహాయ ధనం ఎంతో ఆర్థికంగా తోడ్పడుతుందని తెలిపినారు, విద్యార్థులు మీరు చేసేది ఒకటే మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో పదవి పొందాలని విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమానికి కర్నూల్ మాజీ జడ్పీ చైర్మన్ బత్తిని వెంకట రాముడు రాష్ట్ర కురుబ సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ బల్లె రెడ్డి ప్రసాద్ ఆదోని కురువ సంఘ అధ్యక్షులు కురువ రాఘవేంద్ర మరియు రాయలసీమకు చెందిన కుల పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

# “వరుణుడి బీభత్సం...”

● ఉప్పొంగిన వాగులు, స్తంభించిన రాకపోకలు ● మండలంలో 75.4 మి.మీ. వర్షపాతం నమోదు..





హోళగుంద పల్లె వెలుగు జూన్ 14 హొళగుంద మండలంలో శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లాయి. మండలంలో మొత్తం 75.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. భారీ వర్షాల ప్రభావంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించాయి. ముఖ్యంగా గజ్జెహళ్లి గ్రామ సమీపంలోని పోతప్ప వాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వాగు దాటే మార్గం నీట మునగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అత్యవసర పనుల కోసం వెళ్లాల్సిన వారు, గ్రామానికి చేరుకోవాల్సిన వారు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. ప్రతి వర్షాకాలంలో పోతప్ప వాగు ఉద్ధృతంగా ప్రవహించడం వల్ల గ్రామ ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, అత్యవసర వైద్య సేవలు పొందాల్సిన వారు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అయితే, ఈ వర్షాలు ఖరీఫ్ సాగుకు ఉపయోగపడతాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చెరువులు, కుంటలు, వాగుల్లోకి నీటి ప్రవాహం పెరగడంతో భూగర్భ జలాలు మెరుగుపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గజ్జెహళ్లి గ్రామ సమీపంలోని పోతప్ప వాగుపై శాశ్వత వంతెన నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. వంతెన నిర్మిస్తే ప్రతి ఏడాది వర్షాకాలంలో ఎదురయ్యే రాకపోకల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# సుంకరపాలెంలో తాగునీటి ఎద్దడిపై అధికారుల నిర్లక్ష్యం, యడ్ల కుటుంబరావు



తాళ్లరేవు,పల్లె వెలుగు ఆదివారం జూన్ 14 :- కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం సుంకరపాలెం గ్రామంలో నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యపై జిల్లా అధికారులు తక్షణమే స్పందించాలని విశ్వ జన కళామండలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు యడ్ల కుటుంబరావు డిమాండ్ చేశారు. గత పది రోజులుగా గ్రామంలో తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి కోసం మహిళలు, గ్రామస్తులు ఆందోళనలు చేస్తున్నా స్థానిక పంచాయతీ అధికారులు, సిబ్బంది పట్టించుకోకపోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు దాహార్తితో అల్లాడుతున్నా ప్రత్యామ్నాయంగా కనీసం ట్యాంకర్ల ద్వారా కూడా నీటిని సరఫరా చేయకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని కుటుంబరావు విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు జోక్యం చేసుకుని తాగునీటి సమస్యను పరిష్కరించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు

# త్రిబుల్ ఐటీలో ప్రవేశం పొందిన ఎనిమిది మంది విద్యార్థినులు

కాట్రేనికోన,పల్లె వెలుగు ఆదివారం జూన్ 14 :- కాట్రేనికోన మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థినులు ప్రతిష్టాత్మక త్రిబుల్ ఐటీలో ప్రవేశానికి ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి ఎం వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ విద్యార్థినుల ప్రతిభను అభినందించారు. ఎంపికైన వారిలో లక్ష్మీవాడ హైస్కూల్‌కు చెందిన కార్తీక, జోషిత, హర్షిని ఉండగా, కాట్రేనికోన హైస్కూల్ నుంచి పరమేశ్వరి, కావ్య మరియు కందికుప్ప హైస్కూల్ నుంచి చాముండేశ్వరి, దేవి, భవాని, తేజస్విలు ఉన్నట్లు ఎంఈఓ వెల్లడించారు. ఉన్నత విద్యలో రాణించి మండల కీర్తిని పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ విజయం సాధించిన విద్యార్థినులను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు




# పలువురి కుటుంబాలను పరామర్శించిన నేలపూడి స్టాలిన్ బాబు

అంబాజీపేట,పల్లె వెలుగు ఆదివారం జూన్ 14 :- పి గన్నవరం నియోజకవర్గంలో ఇటీవల మరణించిన పలువురు వ్యక్తుల కుటుంబ సభ్యులను వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు నేలపూడి స్టాలిన్ బాబు ఆదివారం పరామర్శించారు. బాధిత కుటుంబాలను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పరామర్శల్లో భాగంగా, అంబాజీపేట మండల వైయస్సార్ పార్టీ కార్యదర్శి ముత్తాబత్తుల సామ శేఖర్ తల్లి మరణించగా, వారిని కలిసి ఓదార్చారు. అలాగే భార్యలను కోల్పోయి బాధపడుతున్న దళిత నాయకులు నాగాబత్తుల నరసింహమూర్తి, పులపకూర సత్యనారాయణ, కొంబత్తుల పవన్ లను పరామర్శించారు. మాతృవియోగంతో దుఃఖిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్ వసంత గోపాల్ రాజు, కోట హోమ కృష్ణ లను కలిసి మృతుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలపూడి స్టాలిన్ బాబు వెంట సీనియర్ నాయకులు మైలే ఆనందరావు, ఇసుకపట్ల శ్రీనివాసరావు, పాలమూరి హరిప్రసాద్, గోసంగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



# జగ్గంపేటలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, జ్యోతుల నవీన్

జగ్గంపేట,పల్లె వెలుగు ఆదివారం జూన్ 14 :- కాకినాడ జిల్లా జగ్గంపేట రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు రూ.6,90,766 విలువైన చెక్కులను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అందజేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో వైద్య ఖర్చులతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదలకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవతో సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారు ఎవరైనా ఎమ్మెల్యే కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన వారికి వెంటనే ప్రభుత్వ సాయం అందేలా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జీను మణిబాబు, వీరంరెడ్డి కాశిబాబు, రేఖ బుల్లిరాజు, పాండ్రంగి రాంబాబు, మండపాక అప్పన్నదొర, పీలా మహేష్, నండ్ల చిరంజీవి, పోతాబత్తుల శ్రీను, గల్లా శ్రీను, భవన పోసియ్యా, కరణం బోరయ్య తదితరులు పాల్గొన్నారు



# క్రీడలతోనే ఆరోగ్యకరమైన పోటీతత్వం, దాసరి వేణుగోపాలరావు

తాళ్లరేవు,పల్లె వెలుగు ఆదివారం జూన్ 14 :- క్రీడల ద్వారా సమాజంలో ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంపొందించుకోవచ్చని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐటిడిపి ఉపాధ్యక్షులు దాసరి వేణుగోపాలరావు అన్నారు. ఆదివారం తాళ్లరేవు మండలం కోరంగి గ్రామంలో త్రిబుల్ సి సమ్మర్ టోర్నమెంట్ పేరిట నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శారీరక, మానసిక ఆరోగ్యం కోసం నిత్యం క్రీడలకు కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవడానికి ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కోరంగి గ్రామ కమిటీ అధ్యక్షులు కొప్పిశెట్టి సుబ్బారావు, ఆనందరావు, పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడా స్ఫూర్తిని చాటుతూ యువత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు



# జగ్గంపేట పోలీస్ ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ




రారారారా,పల్లె వెలుగు ఆదివారం జూన్ 14 :- కాకినాడ జిల్లా జగ్గంపేటలో ఆదివారం ఉదయం ఫిట్ ఇండియా కార్యక్రమం నిర్వహించారు. జగ్గంపేట సిఐ బి తిరుపతిరావు ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్ నుంచి సైకిల్ ర్యాలీ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే మరియు టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జగ్గంపేట సిఐ బి తిరుపతిరావు, జగ్గంపేట ఎస్సై రఘునాథరావు, గండేపల్లి ఎస్సై శివ నాగబాబు, కిర్లంపూడి ఎస్సై సతీష్ కుమార్ మరియు పోలీస్ సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా సైకిల్ తొక్కుతూ పర్యటించారు. ఫిట్ ఇండియా నినాదంతో చేపట్టిన ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ మరియు శారీరక దృఢత్వంపై అవగాహన కల్పించారు. నిత్యం వ్యాయామం చేయడం వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుందని, పర్యావరణ పరిరక్షణలో సైకిల్ వాడకం కీలకమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# జూన్ 15న ప్రజా సమస్యల పరిష్కార వేదిక, జిల్లా కలెక్టర్



అమలాపురం,(పల్లె వెలుగు ఆదివారం జూన్ 14 :- జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి జూన్ 15 సోమవారం కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్ (మీకోసం-పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా వినతులను స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌తో పాటు, అన్ని డివిజన్, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలను స్వీకరిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా డివిజనల్ మరియు మండల స్థాయిల్లో రెవెన్యూ క్లినిక్‌లను కూడా నిర్వహించనున్నామని, ప్రజలు తమ రెవెన్యూ పరమైన సమస్యలను ఆ క్లినిక్‌లలో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను మీకోసం వెబ్సైట్ (వీవవఎశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ) ద్వారా కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. తమ అర్జీల స్థితిగతులను తెలుసుకునేందుకు మరియు ఇతర సంబంధిత సమాచారం కోసం 1100 నంబర్‌కు నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వివరించారు

# ప్రపంచ రక్తదాతల దినోత్సవం, రక్తదానం చేసిన పోలీసు సిబ్బంది

రాజమహేంద్రవరం,పల్లె వెలుగు ఆదివారం జూన్ 14 :- ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు, రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమంలో పోలీసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ సామాజిక బాధ్యతను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి సకాలంలో రక్తం అందించడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, రక్తదానం చేయడం అత్యున్నతమైన మానవతా సేవ అని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడైన వ్యక్తి సామాజిక బాధ్యతగా క్రమం తప్పకుండా రక్తదానం చేసి సమాజ సేవలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



# ర్యాలి దేవస్థానంలో జూలై 4న మాస కళ్యాణం




ర్యాలి,పల్లె వెలుగు ఆదివారం జూన్ 14 :- డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అత్రేయపురం మండలం ర్యాలిలోని ప్రసిద్ధ శ్రీ జగన్మోహిని కేశవ మరియు గోపాల స్వామి వారి దేవస్థానంలో జూలై 4న శ్రవణ నక్షత్రం సందర్భంగా మాస కళ్యాణం నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పవిత్రమైన పూజా కార్యక్రమం ద్వారా భక్తులు తమ వ్యక్తిగత కోరికలు నెరవేర్చుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం, బదిలీ, పదోన్నతి, విదేశీ ప్రయాణం, ఆరోగ్యం మరియు వ్యాపారాభివృద్ధి వంటి కోరికలతో ఉన్న భక్తులు ఈ మాస కళ్యాణంలో పాల్గొనవచ్చని దేవస్థానం సూచించింది. ఇందుకోసం భక్తులు రూ.750 రుసుమును చెల్లించాల్సి ఉంటుంది. ఆసక్తి గల భక్తులు 091 99113 34733 నంబరును సంప్రదించి ఆన్‌లైన్ ద్వారా రుసుము చెల్లించి పూజలో భాగస్వాములు కావాలని కోరారు. పూజలో పాల్గొన్న భక్తులకు ప్రసాదాన్ని పోస్టు ద్వారా పంపడం జరుగుతుందని కార్యనిర్వాహణాధికారి వివరించారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని దేవస్థాన పాలకమండలి కోరింది

# పేదరికం విద్యకు అడ్డు కాకూడదులి

**తాలీమ్-ఏ-హునర్ పథకం క్రింద రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ కు ఎంపికైన విద్యార్థులకు అడ్మిషన్ పత్రాలు అందజేత**

- విద్యావకాశాలను అందిపుచ్చుకుంటే ఉజ్వల భవిష్యత్తు
- మైనారిటీలు అన్ని రంగాల్లో రాణించాలి
- మైనారిటీల సంక్షేమానికి 'కూటమి' కృషి
- మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి, జూన్14. పల్లె వెలుగు:**




పేదరికం విద్యకు అడ్డు కాకూడదని,విద్యారంగంలో అమలవుతున్న అన్ని పథకాలను, అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఏపీ మైనారిటీ సంక్షేమ శాఖ, వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో పేదరికం విద్యకు అడ్డు కాకూడదనే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన తాలీమ్ -ఏ-హునర్ పథకం క్రింద ఉచిత కార్పోరేట్ రెసిడెన్షియల్ ఇంటర్ విద్యకు ఎంపికైన విద్యార్థులకు అడ్మిషన్ పత్రాలు అందజేత కార్యక్రమం ఆదివారం జరిగింది. విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంలో వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఏ షరీఫ్, ఎంపీ కేశినేని చిన్ని, విజయవాడ ఈస్ట్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ శుబ్లి, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహమ్మద్, నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, పాఠశాల విద్యా కమీషనర్ తమీమ్ అన్సారియా, విజయవాడ ట్రాఫిక్ డీసీపీ శిరీన్ బేగం, మాజీ ఎం ఎల్ సి ఇక్బాల్, వక్ఫ్ బోర్డు సభ్యులు, ముతవల్లీలు, యు ట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్ సిరాజ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ ప్రసంగిస్తూ మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని అన్నారు. మైనారిటీ



విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసానికి అవసరమయ్యే అన్ని రకాల పథకాల అమలుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఐటీఐ లు, పాలిటెక్నిక్ లు, హాస్టళ్ళు ,,సీఈడియం ను ముఖ్యమంత్రి చంద్రబాబు మైనారిటీల విద్యాభ్యున్నతి కోసం ఏర్పాటు




చేశారన్నారు. మైనారిటీ కుటుంబాల్లోని పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి ఇంటర్ విద్యను అందించేందుకు తాలీమ్-ఏ-హునర్ పథకం కింద నిర్వహించిన ప్రవేశ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 7000 కు పైగా మైనారిటీ విద్యార్థులు ప్రవేశ పోటీ పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ పరీక్షలో అత్యంత ప్రతిభ కనబరిచిన 250 మంది విద్యార్థులకు ఉచిత కార్పోరేట్ రెసిడెన్షియల్ ఇంటర్ విద్యను నీట్, ఐఐటీ జేఈఈ కోచింగ్ తో పాటు అందించడం జరుగుతుందన్నారు. డిగ్రీ,పీజీ, లతోపాటు వైద్య విద్య, సాంకేతిక విద్య, ఇతర జాతీయస్థాయి యూపీఎస్సీ పోటీ పరీక్షలు, గ్రూప్ -1 తదితర పరీక్షలకు ఇంటర్ స్థాయిలోనే గట్టి పునాది ఏర్పడడానికి అవకాశం ఉందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. మైనారిటీలలో నిరక్షరాస్యత ఎక్కువగా ఉందని, ఈ విద్యావకాశాలను అందిపుచ్చుకుని అన్ని రంగాలలో వారు రాణించాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ పథకాన్ని రూపొందించి అమలుచేస్తున్న వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్ ని ప్రశంసించారు. అనంతరం ఉచిత కార్పొరేట్ స్థాయి ఇంటర్ విద్యకు ఎంపికైన విద్యార్థులకు అడ్మిషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ, వక్ఫ్ బోర్డు అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి



మంత్రాలయం పల్లె వెలుగు జూన్ 14 మంత్రాలయం మండలం వగరూరు రిజర్వాయర్ కు ఇటీవల కురిసిన వర్షాలకు పెద్ద ఎత్తున వర్షం నీరు వచ్చి చేరుతున్న నేపథ్యంలో రిజర్వాయర్ కట్టకు రెండు మూడు చోట్ల గండి పడింది. విషయం సామాజిక మాధ్యమాల్లో మరియు గ్రామస్తులు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , రాంపురం రెడ్డి సోదరుల దృష్టికి తీసుకుని వెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి రాంపురం రెడ్డి సోదరులు వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి / మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి ని అక్కడికి పంపి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.వెంటనే గండి పూడ్చి వేతకు అవసరమైన ఇటాచీ, ట్రాక్టర్లను ఏర్పాటు చేయించి తక్షణమే చర్యలు తీసుకోవాలని సి. వి. విశ్వనాథ్ రెడ్డి ని ఆదేశించారు. ఈయనతో పాటు ఎల్లెల్సీ అధికారులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, రాంపురం రెడ్డి సోదరుల అభిమానులు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ దరఖాస్తులు అందించి పూర్తి చేయించండి.





తిరుపతి బ్యూరో చీఫ్ జూన్ 14 :- ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ దరఖాస్తులు అందించి, పూరించిన వాటిని జులై 14 లోపు సేకరించి ఆన్లైన్ చేయాలని 167 తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం ఓటర్ల నమోదు అధికారి శారదా దేవి తెలిపారు. ఆదివారం సాయంత్రం ఓటర్ నమోదు, యోగాంధ్ర - 2026, తల్లికి వందనం అంశాలపై అధికారులు, సూపర్ వైజర్లు, స్వర్ణ వార్డు కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. అత్యంత కీలకమైన ఎన్యుమరేషన్ ఫారం పంపిణీ కార్యక్రమం సోమవారం నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. బూత్ లెవెల్ అధికారులు, సూపర్వైజర్లు మీ పోలింగ్ కేంద్ర పరిధిలోని బూతులెవల్ ఏజెంట్లతో సమన్వయం చేసుకొని ఇంటింటికి వెళ్లి ఆ కుటుంబంలోని ఓటర్లకు ఎన్యుమరేషన్ దరఖాస్తులను పంపిణీ చేయాలని తెలిపారు. ఈ ప్రక్రియను ఒక వారంలో పూర్తి చేయాలని, అలాగే ఒక వారం తర్వాత ఓటరు చే నింపబడిన ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించాలని తెలిపారు. కనీసం మూడుసార్లు అయినా ఆ ఇంటిని సందర్శించి, ఎన్యుమరేషన్ ఫారమ్ నింపడంలో సందేహాలు ఉంటే సాయం అందించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని జులై 14 లోపల పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమం రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని తెలిపారు. ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవన శైలి పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ఈ యోగాంధ్ర లో ప్రజలందరినీ భాగస్వాములను చేయాలని తెలిపారు. తల్లికి వందనం అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కార్యదర్శులు తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ఓటర్ల నమోదు అధికారులు అమరయ్య, సురేష్ బాబు, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, రెవిన్యూ అధికారి సేతుమాదవ్, సెక్రటరీ శ్రీవిద్య, ఎన్నికల ఉప తాసిల్దారు సుధాకర్ నాయక్, ఏసిపిలు పార్వతి ప్రియ, మూర్తి, డీఎఫ్ఓ శ్రీనివాసరావు, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ మధు , తదితరులు ఉన్నారు.

# రక్తదానం చేయండి, ప్రాణదాతలుగా నిలవండి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

రాజమండ్రి,పల్లె వెలుగు ఆదివారం జూన్ 14 :-






ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలోని కాంతారావు ఆసుపత్రిలో ఎన్టీఆర్ ట్రస్ట్, శాంతారావు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి" అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. రక్తదానం అనేది అత్యున్నతమైన మానవతా సేవ అని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో క్షతగాత్రులకు రక్తం అందుబాటులో ఉండటం ద్వారా ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చని అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించి లక్షలాది మంది ప్రాణాలను కాపాడిన ఘనత ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాంతారావు ఫౌండేషన్ భాగస్వామ్యం కావడం అభినందనీయమని తెలిపారు. అనంతరం శాంతారావు ఫౌండేషన్ అధినేత డాక్టర్ గోరంట్ల రవికిరణ్ మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి ఏడాదిలో కనీసం రెండు సార్లు అయినా రక్తదానం చేయాలని సూచించారు. రక్తదానం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని, దాతల ఆరోగ్యంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని చెప్పారు. రక్తదానం చేసిన మూడు రోజుల్లోనే శరీరంలో కొత్త రక్తకణాల ఉత్పత్తి ప్రారంభమవుతుందని వివరించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలను నిర్వాహకులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద సంఖ్యలో యువత, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొని రక్తదానం చేయడం విశేషంగా నిలిచింది. రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి శిబిరాలు మరింత అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు

# ఉపాధి హామీపై బీజేపీ ప్రభుత్వ కుట్రను తిప్పికొట్టండి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిరిసిల్ల జిల్లా మూడో మహాసభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్ పిలుపు**




హైదరాబాద్: మూడోసారి అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రాజ్యాంగ హక్కులపై తీవ్ర దాడికి పాల్పడుతోందని, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్ ఆరోపించారు. సాగుభూములు, ఇండ్ల స్థలాలు, కనీస వేతనాల సాధన కోసం వ్యవసాయ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.ఆదివారం సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార భవన్ లో జిల్లా వ్యవసాయ కార్మికసంఘ మూడో మహాసభ జిల్లా నాయకులు గురిజాల శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్నంటడంతో నిత్యావసర సరుకుల ధరలు కూడా విపరీతంగా పెరిగాయని అన్నారు. ప్రజలపై పడుతు లకు విరుద్ధమని పేర్కొన్నారు. గ్రామీణ న్న ఆర్థిక భారం తగ్గించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. యూపీఏ హయాంలో తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేదలకు ఉపాధి భద్రత కల్పించిందని, దానిని బలహీనపరిచే విధంగా మార్పు లు తీసుకురావడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ పేరుతో పౌరుల పౌరసత్వాన్ని నిర్ణయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, మతాల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ది పొందే ప్రయ త్నాలు జరుగుతున్నాయని ఆరోపిం చా రు. విద్యుత్ సంస్కరణల చట్టం ద్వారా ఉచిత విద్యుత్కు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, కార్మిక హక్కులను దెబ్బతీసే విధంగా లేబర్ కోడ్స్మలవు తున్నాయని విమర్శించారు. వ్యవసా య కార్మికుల జీవన పరిస్థితులు రోజురో జుకూ దుర్భరంగా మారుతున్నాయని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనా లు పెరగడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యాంత్రీకరణ పెరగడంతో ఉపాధి అవకాశాలు తగ్గి, వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో లో వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలైన భూమిలె 'ని కార్మికులకు ఆర్థిక సహాయం, కౌలు రైతులకు మద్దతు, మహిళలకు ఆర్థిక భరోసా, పట్టణ పేదలకు ఉపాధి విస్తరణ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశా లు, ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్ల పెంపు వంటి హామీలను ఇప్ప టికీ అమలు చేయలేదని విమర్శించారు.సాగుభూమి, కనీస వేతనాల సాధన కోసం వ్యవసాయ కార్మికులు ఉద్యమించాలన్నారు. ఈ మహాసభ ప్రారంభ సూచకంగా అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ మహాసభలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మూషం రమేష్, పెద్ద లింగాపూర్ గ్రామ సర్పంచ్ గన్నేరం వసంత, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆడెపు రజిత, జవ్వాజి విమల కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు, బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సూరం పద్మ శ్రీరాముల రమేష్ చంద్ర, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామంచ అశోక్, సిఐటియు జిల్లా నాయకులు అన్నల్ దాస్ గణేష్, ఎలిగేటి రాజశేఖర్ లు సౌహార్ద సందేశం ఇచ్చారు. ఈ మహాసభలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బండ రవి మాధురి, మాధవి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.ల

# తెలుగుదేశం పార్టీకి నూనెపల్లె మార్కెట్ యార్డు భూమి కేటాయింపు

# నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.



- ఆర్ ఏ ఆర్ ఎస్ ప్రాంగణం నుంచి తాత్కాలిక కలెక్టరేట్‌ను తరలించాలి.
- మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్‌కు బొజ్జా దశరథరామిరెడ్డి వినతి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నూనెపల్లె మార్కెట్ యార్డులోని రెండు ఎకరాల భూమిని తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం కేటాయించిన ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, అలాగే నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం (ఆర్ ఏ ఆర్ ఎస్) ప్రాంగణంలో కొనసాగుతున్న తాత్కాలిక కలెక్టరేట్ కార్యాలయాన్ని ఇతర అనువైన ప్రాంతానికి తరలించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

ఈ మేరకు శనివారం నంద్యాలలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్‌ను అఖిలపక్ష నాయకులతో కలిసి కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ, "సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్లు" అనే మహోన్నత సిద్ధాంతంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ, ప్రజా ఆస్తులను ప్రజల ప్రయోజనాల కోసం పరిరక్షించాల్సిన బాధ్యత కలిగి ఉందన్నారు. అయితే రైతుల సంక్షేమం కోసం ఉద్దేశించిన నూనెపల్లె మార్కెట్ యార్డు భూమిని పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం కేటాయించడం ఆ పార్టీ మూల సిద్ధాంతాలకు, ప్రజల ఆశయాలకు విరుద్ధమైన నిర్ణయమని పేర్కొన్నారు.

***రైతుల ఉత్పత్తుల మార్కెటింగ్, నిల్వ, గోదాముల నిర్వహణ వంటి అవసరాలకు కీలకమైన మార్కెట్ యార్డులను బలోపేతం చేయాల్సిన సమయంలో, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన భూములను రాజకీయ అవసరాలకు మళ్లించడం ప్రజా వ్యతిరేక చర్యగా ప్రజలు భావిస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.***

అదేవిధంగా, 125 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం రాష్ట్ర, జాతీయ వ్యవసాయ రంగాలకు విశిష్ట సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. పరిశోధన స్థానం ప్రాంగణంలో కొనసాగుతున్న తాత్కాలిక కలెక్టరేట్ కార్యాలయం వల్ల పరిశోధన కార్యకలాపాలు దెబ్బతింటున్నాయని, వెంటనే ఇతర ప్రాంతానికి తరలించి వ్యవసాయ పరిశోధన సంస్థను పరిరక్షించాలని కోరారు. ఇటీవల రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు ఏకగ్రీవంగా నూనెపల్లె మార్కెట్ యార్డు భూమి కేటాయింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఆర్ ఏ ఆర్ ఎస్ ప్రాంగణం నుంచి తాత్కాలిక కలెక్టరేట్‌ను తరలించాలని తీర్మానించిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, ఈ అంశాలను సానుకూలంగా పరిశీలించి ప్రభుత్వం మరియు పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మస్తాన్, ఏపీ రైతు సంఘం నాయకులు రామచంద్ర, సామన్న,అడ్వకేట్ శంకరయ్య, ఎంవీపీఎస్ నాయకులు పులికొండన్న. బీసీ సంక్షేమ నాయకులు ప్రసాద్, పి డి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు రాంబాబు, ఎస్ డి పి పార్టీ మజీద్, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు సత్యనారాయణ గుప్తా, సాగునీటి సాధన సమితి కార్యవర్గ సభ్యులు ఏరువ రామచంద్రారెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, పట్నం రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల కై సోమవారం

## పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమండ్రి,పల్లె వెలుగు ఆదివారం జూన్ 14 :-



ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), భూ సంబంధిత ఫిర్యాదుల పరిష్కార వేదిక (రెవెన్యూ క్లినిక్) కార్యక్రమాలు జూన్ 15వ తేదీ సోమవారం జిల్లా, డివిజన్, మండల, గ్రామ/వార్డు సచివాలయ స్థాయిల్లో యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో ఉదయం 10 గంటల నుంచి జిల్లా స్థాయి పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పీజీఆర్ఎస్ అర్జీలను జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర జిల్లా అధికారులు స్వీకరిస్తారని, రెవెన్యూ క్లినిక్‌లో జాయింట్ కలెక్టర్ సమక్షంలో ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు. డివిజన్ స్థాయిలో డివిజనల్ పరిపాలన అధికారులు, మండల స్థాయిలో తహశీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజల వినతులను స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు తమకు సమీపంలోని డివిజన్, మండల, గ్రామ/వార్డు సచివాలయ కార్యాలయాల్లో నేరుగా అర్జీలు సమర్పించవచ్చని సూచించారు. అదేవిధంగా ప్రజలు meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో లేదా 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పీజీఆర్ఎస్‌కు సంబంధించిన సమాచారం, ఫిర్యాదుల స్థితిగతులను కూడా 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ సేవల కోసం 95523 00009 నంబర్‌ను వినియోగించి వివిధ పౌర సేవలను పొందవచ్చని కలెక్టర్ కీర్తి చేకూరి వెల్లడించారు

## అండగా నిలిచిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రూ.50 వేల ఆర్థిక సహాయం

రాజమండ్రి,పల్లె వెలుగు ఆదివారం జూన్ 14 :-



ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడం ప్రజాప్రతినిధుల బాధ్యతని మరోసారి నిరూపిస్తూ రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మానవత్వాన్ని చాటుకున్నారు. "ప్రజల కష్టమే తన కష్టం... ఆపదలో అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ" అనే నినాదాన్ని ఆయన మరోసారి ఆచరణలో చూపించారు. స్థానిక 13వ డివిజన్‌కు చెందిన పతివాడ లలిత కుటుంబం ఇటీవల జరిగిన దురదృష్టకర ఘటనలో తమ నివాస గృహం పూర్తిగా కూలిపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురైంది. ఒక్కసారిగా ఇల్లు నేలమట్టం కావడంతో కుటుంబ సభ్యులు నిరాశ్రయులై, జీవనోపాధికి అవసరమైన అనేక వస్తువులను కోల్పోయారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెంటనే స్పందించి బాధిత కుటుంబ పరిస్థితిని ఆరా తీశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున షెడ్డు నిర్మించుకునేందుకు రూ.50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారిని ఆదుకోవడం సామాజిక బాధ్యతని, ప్రకృతి వైపరీత్యాలు లేదా అనుకోని ప్రమాదాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సాధ్యమైనంత మేర సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. బాధిత కుటుంబం తిరిగి సాధారణ జీవితంలోకి రావడానికి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ఆర్థిక సహాయం అందుకున్న పతివాడ లలిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వాసుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కష్ట సమయంలో వెంటనే స్పందించి సహాయం అందించడం వల్ల ఎంతో ధైర్యం వచ్చిందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, అవసరమైన చోట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సేవలను స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మజ్జి రాంబాబు, కాశీ నవీన్ కుమార్, వర్రే శ్రీనివాసరావు, కప్పల వెలుగు కుమారి, ఉప్పులూరి జానకి రామయ్య, శెట్టి జగదీష్, బొర్రా చిన్ని తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులుగా కొండ రాజమ్మ



సత్కరించిన రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు

మల్హర్ రావు సర్పంచ్లు ఎన్నికై ఆరు నెలలు కావస్తోంది. ఎప్పుడెప్పుడోని ఎదురుచూస్తున్న సర్పంచ్ల ఫోరమ్ ఎన్నిక ఎట్టకేలకు తెరపడింది. మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులుగా మండలంలోని కొయ్యూర్ గ్రామ సర్పంచ్ కొండ రాజమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాజమ్మను సాధారణంగా ఆహ్వానించి, సత్కరించారు. తనపై నమ్మకంతో సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులుగా నియామకం చెసిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబులకు రాజమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర ట్రేడ్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, ఈజిసి రాష్ట్ర కౌన్సిల్ దండు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఐత రాజిరెడ్డి, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్లకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి పరిస్కారం అయ్యేలా కృషి చేస్తూ, హక్కులపై పోరాటం చేస్తానని ఈ సందర్భంగా రాజమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు జంగిడి శ్రీనివాస్, మేకల రాజయ్య, బండారి నర్సింగం, బండి స్వామి, చంద్రగిరి సంపత్, అబ్బినేని లింగస్వామి, బెల్లంకొండ జ్యోస్న-సరిన్ రావు, బొమ్మ రజిత-రమేష్ రెడ్డి, గడ్డం క్రాంతి, జాడి రాములు, ఒర్రె వనమ్మ, గుగులోతు మంజుల, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ప్రజల నమ్మకమే మా బలం-- అభివృద్ధే మా దిక్సూచి-

## - సంక్షేమమే మా లక్ష్యం.



బేతంచెర్ల జూన్ 14 :- ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల అంకితభావం, నాయకుల సమిష్టి కృషితో కూటమి ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసుకున్న రెండేళ్ల ప్రజాపాలనకు ప్రతీకగా నిర్వహిస్తున్న 2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి - సంక్షేమం కూటమి పాలన విజయోత్సవ సభలి డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయం 09:30 గంటలకు ఘనంగా జరగనుంది. ఈ మహాసభకు గౌరవనీయులు మాజీ కేంద్ర మంత్రి, డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరై కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను ప్రజలతో పంచు కోనున్నారు. ప్రతి కుటుంబానికి భరోసా--ప్రతి వర్గానికి సంక్షేమం-- ప్రతి ప్రాంతానికి అభివృద్ధి అందించాలనే సంకల్పంతో సాగుతున్న కూటమి పాలన విజయగాథకు సాక్ష్యంగా నిలిచే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బేతంచెర్ల, డోన్, ప్యాపిలి మండలాల మిత్రులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావలసిందిగా బేతంచెర్ల తెలుగుదేశం పార్టి కార్యాలయం వారు ఆదివారం ప్రకటన ద్వారా తెలిపారు. అలాగే రండి-- అభివృద్ధి పండుగలో భాగస్వాములు కండి. రండి-- ప్రజా విజయాన్ని కలిసి వేడుక చేసుకుందాం అంటూ టిడిపి కార్యాలయం వారు తెలిపారు.

## మానవత్వాన్ని చాటుకున్న డిప్యూటీ తహసిల్దార్ అరుణ



కొత్తపల్లి -✓ : మండలంలోని మాడుగుల గిరిజన చెంచుగూడెంలో దోమల బెడదతో ఇబ్బంది పడుతున్న 25 గిరిజన కుటుంబాలకు ఉచితంగా దోమతెరలను బెడ్ సీట్లను డిప్యూటీ తాసిల్దార్ అరుణ పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన గూడెంలో దోమలతో బాధపడుతున్న కుటుంబాలకు తన వంతు సహాయం అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు అలాగే గిరిజన కుటుంబాలు కొండలను వదిలి గ్రామంలో చేరాలని పిలుపునిచ్చారు సహాయం అన్నది భారీ చేయాల్సిన అవసరం లేదని తన వంతుగా వారికి వచ్చాను అన్నారు , అంతేకాకుండా మతిస్థిమితం లేనివారికి, గుడ్డివారీ దగ్గరికి వెళ్లి తన వంతు సహాయాన్ని అందించారు అలాగే గిరిజన గూడెంలోని తమ పిల్లలను పనికి పంపకుండా బడికి పంపాలన్నారు పిల్లలు చదువుకుంటే భవిష్యత్తు బంగారు బాటలో నడిపించొచ్చని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరి కుటుంబంలో ప్రతి పిల్లవాణ్ణి బడికి పంపించిన రోజే మీ కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని ఆమె వివరించారు కొండల్లో ఉండే జీవిస్తే ఏమి ఉపయోగం లేదు ఏదైనా అనారోగ్యంగా ఉంటే కనీసం డాక్టర్లు వసతులు లేక అక్కడే నలిగిపోయి ప్రాణాలు పోగొట్టుకున్న వారు ఎందరో ఉన్నారని అలాంటి పరిస్థితి ఎవరికి రాకూడదని ప్రతి ఒక్కరు కొండలు వద్దు గ్రామాల్లో నివసించడం మంచిదని ఆమె పేర్కొన్నారు సహాయం చేసిన వారు ఒక్కరోజు చేస్తారు తప్ప మీ పరిస్థితులు మారాలంటే ప్రతి ఒక్కరు చదువుకోవడం ,పిల్లలు చదివించడం చాలా ముఖ్యమన్నారు కష్టపడి పని చేస్తే మీరు ఒక గుర్తింపు గల ప్రజలుగా మారుతారని ఆమె వివరించారు. మీ పిల్లలను విద్యావంతులు పంతులుగా చేయడం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు . గిరిజనులకు సలహాలు సూచనలు ఇచ్చి మంచిగ పెద్ద చదువులు చదివిస్తే వారికి వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తారని కోరుకుంటున్నాను. కాబట్టి ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గుర్తుకు ఉంచుకొని మీ పిల్లలు మంచిగ బడులకు పంపించాలనిన్నారు చదివించండి. చదువే ఒక బంగారు భవిష్యత్ కి ఒక మూల కారణం అవుతాయి. అని చెంచులకు ప్రత్యకంగా వారికి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎర్రమటం ఇన్చార్జి విఆర్ఓ సుబ్బయ్య సీనియర్ రిపోర్టర్ కే రాంభూపాల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com